క్లుప్తంగా

డాక్టర్ ప్రభాకర్‌కు ఘన నివాళి



ప్రభాకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: పేదల డాక్టర్ ఎస్‌పీ.ప్రభాకర్ అని జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి కొనియాడారు. డాక్టర్ ప్రభాకర్ దశదినకర్మ సందర్భంగా గురువారం వైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభాకర్ వైద్యునిగా మార్కాపురం ప్రాంత ప్రజలకు సుదీర్ఘ కాలం సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, అనూష, డాక్టర్ పద్మజ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఓటు దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలి

ముండ్లమూరు: మండలంలో నూతనంగా ఓటు కోసం వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్హులకు ఓటు హక్కు కల్పించేలా చూడాలని బీఎల్‌ఓలను తహసీల్దార్ నయీం అహ్మద్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం బీఎల్‌ఓలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పోలింగ్ కేంద్రాల వద్ద సేకరించిన నూతన దరఖాస్తులన్నీ పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో తప్పుల సవరణలపై దృష్టి పెట్టాలన్నారు. తుది జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ పి.శేషగిరిరావు, ఎలక్షన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ దేవకాంత్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై శిక్షణ

కురిచేడు: మండలంలోని పడమర వీరాయపాలెం సచివాలయంలో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధిపై గురువారం శిక్షణా కార్యక్రమం కార్యదర్శి జగన్‌మోహనరెడ్డి అధ్యక్షతన జరిగింది. రిసోర్స్ పర్సన్ ఉమాదేవి మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయం, తాగునీరు, విద్య, వైద్యం, సామాజిక అంశాలు అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉన్నప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. పంచ వర్ష ప్రణాళికల్లో 29 అంశాలున్నప్పటికీ 5 అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు చేసుకోవాలన్నారు. ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి జెస్సీగ్లోరి పాల్గొన్నారు.

ఆశాజనకంగా సజ్జపంట

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలో ఖరీఫ్‌లో సాగు చేసిన పంట రైతులకు ఆశాజనకంగా ఉందని వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని బెల్లంకొండవారిపాలెం, దోసకాయలపాడు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు పండించిన సజ్జ నూర్పిళ్లను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు చేశారు. మండలంలో 897 ఎకరాల్లో సజ్జ సాగు చేసినట్లు తెలిపారు. పండించిన పంటకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధర కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూరీసర్వే నిష్పక్షపాతంగా నిర్వహించాలి

ముండ్లమూరు: మండలంలో నిర్వహిస్తున్న రీసర్వే నిష్పక్షపాతంగా నిర్వహించి రైతులకు మేలు జరిగేలా చూడాలని తహసీల్దార్ నయీం అహ్మద్ తెలిపారు. మండలంలోని పోలవరం వద్ద రీసర్వేపై సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. పోలవరం వద్ద వేదా ఫార్మసీ కళాశాలలో రీసర్వే వివరాలు ఆన్‌లైన్ చేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. రీసర్వే అనంతరం ఆన్‌లైన్ చేస్తున్న భూముల వివరాలు రెవెన్యూ రికార్డులకు సరిపోయేలా చూడాలన్నారు. అభ్యంతరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ నెల 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు.

మాలధారులకు నిత్యాన్నదానం

బేస్తవారిపేట: మండలంలోని పాపాయిపల్లె సమీపం ఒంగోలు హైవే రోడ్డు పక్కన సోమనాథ క్షేత్రంలో మాలధారులకు నిత్యాన్నదానం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మండలంలో మాల ధరించిన భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైభవంగా గరుడ వాహన సేవ



ఉభయదాతలకు స్వాగతం పలుకుతున్న కమిటీ సభ్యులు

పొదిలి: స్థానిక పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. గురువారం గరుడ వాహన సేవ నిర్వహించారు. ఉభయదాతలుగా వెలిశెట్టి వెంకటేశ్వర్లు, విజయగౌరి దంపతులు వ్యవహరించారు. హోమ పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు యక్కలి శేషగిరిరావు, ఉభయదాత వరికుంట్ల అనిల్, కార్యదర్శి పెరుమాళ్ల భాస్కరరావు, కోశాధికారి శనగపల్లి నాగేశ్వరరావు, వెలిశెట్టి నారాయణ, సామి రాజా, రోళ్ల శ్రీను, ఆలయ పూజారి మురళీచార్యులు తదితరులు ఉత్సవాలను పర్యవేక్షించారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



దొనకొండ: మాట్లాడుతున్న ఎంపీపీ ఉష



కంభంలో మాట్లాడుతున్న ఎంపీపీ తులశమ్మ



పొదిలిలో సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పెద్దదోర్నాల: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



పుల్లలచెరువు: రాచకొండలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు,

కంభం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. కంభం-3 సచివాలయం పరిధిలో గురువారం సాయంత్రం రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల డిసిప్లే బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ పల్నాటి బోడయ్య, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఎంపీటీసీలు ఆనంద్, నాగరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, క్రిష్ణ పాల్గొన్నారు.

పెద్దారవీడు: రాజకీయాలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని గొబ్బూరులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తొలుత దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాప్రతినిధులు వద్దారపు వెంకటరామయ్య ఇంట్లో రాత్రి పల్లె నిద్ర చేశారు ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ, పొందుగుల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ గుండారెడ్డి చిన్నయోగమ్మ, మాజీ ఎంపీటీసీ వెన్నా పెద్దపోలిరెడ్డి, మాజీ సర్పంచ్ దొండపాటి యాకోబు, పార్టీ నాయకులు గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సొంటి నాగార్జునరెడ్డి, వల్లెల ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: చిన్నదోర్నాల సచివాలయం పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఖాసింపీరా, ఎంపీటీసీలు రాజాకృష్ణ, చింతలచెరువు వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు జంకె సుబ్బారెడ్డి, చింతలచెర్వు సుబ్బారెడ్డి, గూండారెడ్డి మల్లికార్జునరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, జడ్డు వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ యేబు, లాలునాయక్, దూదేకుల రసూల్, మండల సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం పార్టీ నాయకులు గూండారెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంట్లో పల్లె నిద్ర చేపట్టారు.

గిద్దలూరు రూరల్: నగర పంచాయతీ పరిధి బద్దెలదొడ్డి వార్డు సచివాలయంలో రాష్ట్రానికి జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలికార్యక్రమంనిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందన్నారు.అన్ని వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందిస్తోందన్నారు. జేసీఎస్ కన్వీనర్ కాశిరెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్‌లుదీపిక కమిషనర్ రామకృష్ణ పాల్గొన్నారు.

బేస్తవారిపేట: జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరినట్లు జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సలకలవీడులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సీఎం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ జిల్లెల్ల మహాలక్ష్మమ్మ, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పెరుమారెడ్డి ఈశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా పాల్గొన్నారు.

దొనకొండ: రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రీ చేయని అభివృద్ధి తమ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసి పేదల సంక్షేమమే తమ. ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి తెలిపారు. మండలంలోని ఆరవల్లిపాడు సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమం ఎంఎల్‌ఓ కాలూరి మార్టిన్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ మాట్లాడారు. సర్పంచ్‌లు బాపనపల్లి మంగమ్మ, యామిని బాలిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ గుంటు పోలయ్య, కార్యదర్శి నాగార్జున్ పాల్గొన్నారు.

దర్శి: ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజలకు న్యాయం చేయడం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి అన్నారు. స్థానిక శివరాజనగర్‌లోని సచివాలయం-5, తూర్పు వీరాయపాలెం గ్రామ సచివాలయాల పరిధిలో రాష్ట్రానికి జగనన్నే ఎందుకుకావాలి కార్యక్రమం గురువారం జరిగింది. ఆయా సచివాలయాల పరిధిలో జరిగిన అభివృద్ధి లెక్కల బోర్డులు ప్రారంభించారు. జేసీఎస్ కన్వీనర్‌లు బత్తినేని వెంకటేశ్వర్లు, ఎదురు కోటిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ షకీలా అమీన్‌బాషా, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, ముప్పరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాచర్ల: జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని ఎంపీపీ షేక్ ఖాశింబీ అన్నారు. మండలంలోని జేపీ చెరువు గ్రామ సచివాలయం పరిధిలో గురువారం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే అనే కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తొలుత జేపీ చెరువు సచివాలయం పరిధిలో లబ్ధపొందిన లబ్ధిదారుల సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, జేపీ చెరువు సర్పంచ్ షేక్ ఖాశింబీ, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యేలం మురళీకృష్ణ, సీనియర్ నాయకులు సూర పాండురంగారెడ్డి, చిట్టెం మార్క్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరోసారి ఆశీర్వదించాలని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని రాచకొండ సచివాలయ పరిధిలో గురువారం నోడల్ అధికారి శరత్‌బాబు ఆధ్వర్యంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ కందుల వెంకటయ్య, జెడ్పీటీసీ వాగ్యానాయక్, మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వరనాయక్, మండల ఉపాధ్యక్షుడు రాములు, సచివాలయ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, ఎంఎల్‌ఓ వాసు, నాయకులు శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. గురువారం శ్రీనివాస టాకీస్ ఏరియా సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జెండాతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలు ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.37.14 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, కౌన్సిలర్ డి.ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ రవిచంద్ర, నాయకులు డి. వెంకటరెడ్డి, శ్రీనివాస్, డీఈ సుబానీ, నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: మండలంలోని రాయవరం-2లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం మండల కన్వీనర్ పొందుగుల శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సచివాయం పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు 13.30 కోట్లు, నాడు నేడు కింద వైద్యశాలకు రూ.23.51 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ఈఓఆర్డీ నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: పెదారికట్ల గ్రామ సచివాలయం పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.30 కోట్లు ఖర్చు చేసినట్లు ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు తెలిపారు. బస్టాండ్ సమీపంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జనార్దన్, సర్పంచ్ బొజ్జా చెంచయ్య, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ మద్దూరి కొండారెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు బాపతి నాగిరెడ్డి, రాంబాబు, గ్రామ పార్టీ నాయకులు జి.ఓబులరెడ్డి, ఎదురు కొండారెడ్డి, మండల దివ్యాంగుల విభాగం కన్వీనర్ నుసుం బాలచంద్రుడు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పొదిలి సచివాలయం-3 పరిధిలో రూ.25 కోట్లు, మల్లవరంలో రూ.26 కోట్లు వెచ్చించినట్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జేసీఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయా సచివాలయాల వద్ద డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీకృష్ణ, ఈఓఆర్డీ కృష్ణ, సర్పంచ్ రెడ్డెబోయిన సుబ్బయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కేవీ రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షురాలు ఎస్‌కే నూర్జహాన్, గూడూరి వినద్ద్, జూపల్లి ఏడుకొండలు, ఫిరోజ్, జాకీర్, మందలపు శ్రీనివాసరెడ్డి, రెడ్డెబోయిన వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పుల్లలచెరువు మండలాభివృద్ధికి కృషి



ఎంపీపీ వెంకటయ్యను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

పుల్లలచెరువు: మండలాభివృద్ధికి కృషి చేస్తానని మండల పరిషత్ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కందుల వెంకటయ్య అన్నారు. గత ఎంపీపీ మందా లాజర్ వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నూతన అధ్యక్షుడి ఎన్నికను గురువారం ఎన్నికల అధికారి సాయికుమార్ చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా 12 మంది సభ్యులతో కోరమైంది. మల్లాపాలెం ఎంపీటీసీ రాములు వైఎస్సార్ సీపీ ఎంపీపీ అభ్యర్థిగా శతకోడు ఎంపీటీసీ కందుల వెంకటయ్యను బరపరచడంతో సభ్యులంతా ఏకగ్రీవంగా వెంకటయ్యను ఎంపీపీగా ఆమోదించారు. ఎన్నికల అధికారి సాయికుమార్ వెంకటయ్య ఎంపీపీగా వెంకటయ్యను అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. నూతన ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సహకారంతో అధికారులను సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎంపీపీ వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వాగ్యానాయక్, మాజీ ఎంపీపీ ఎం.సుబ్బారెడ్డి, పీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బి.సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు సత్యనారాయణరెడ్డి, యండ్రపల్లి స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ రఘు, మాజీ సర్పంచ్‌లు మల్లయ్య, యోగి వీరారెడ్డి, శ్రీను, కోటిరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, మస్తాన్‌రెడ్డి, జక్కె వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మరియదాసు పాల్గొన్నారు.

పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ హరిబాబు



తర్లుపాడులో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



పాటలు పాడుతున్న విద్యార్థులు

రాచర్ల: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రం రాచర్ల గ్రంథాలయంలో డాక్టర్ ఎస్‌ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు రాచర్ల పశువైద్యాధికారి డాక్టర్ డి.హరిబాబు గురువారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంచే అనేక రకాల పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి రోజు చిన్న పిల్లలు సెల్‌ఫోన్ బదులుగా బొమ్మల పుస్తకాలు చూపించాలని వివరించారు. రాచర్ల గ్రంథపాలకుడు కె.శ్రీధర్ రెడ్డి, ఓఎస్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

దొనకొండ: స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి దేవానంద్ సమక్షంలో గ్రంథ పాఠకులు గ్రంథాలయ ఉద్యమకారులు వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, రంగనాథం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు సుమతి, నీలిమ, హరినారాయణ, బాల నాసరయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

తర్లుపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను లైబ్రేరియన్ పీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మీర్జపేట, చెన్నారెడ్డిపల్లి జెడ్పీ పాఠశాల, స్థానిక లూథరన్ పాఠశాల విద్యార్థులు సుమారు 80 మంది పాల్గొన్నారు. ముందుగా స్వతంత్ర సమరయోధులు పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణ అయ్యగారు, ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. బుధవారం గ్రంథాలయాలు-వాటి ఉపయోగాలు అనే అంశంపై క్విజ్ పోటీలను ఉపాధ్యాయులు కోటిమోహన్, మల్లికార్జునరావు పర్యవేక్షణలో నిర్వహించారు.

మార్కాపురం: పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. గ్రంథపాలకుడు జీవీ శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో 42 మంది పాల్గొనగా న్యాయ నిర్ణేతలుగా రాయప్రోలు వెంకటేశ్వర్లు, డాక్టర్ ఓరుగంటి మమత, సునంద, జీ. సంధ్య, అమీనా, విజయలక్ష్మీ తదితరులు వ్యవహరించారు. జూనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కీర్తన, జోహన్న, మహిమ, సీనియర్స్ విభాగంలో శ్రీదేవి, అజ్మీర్‌ఖాన్, సుజనీ గెలుపొందినట్లు లైబ్రేరియన్ తెలిపారు.

పెద్దారవీడు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో గ్రంథపాలకుడు ఏర్వ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథం, నాగభూషణల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు గ్రంథాలయ పితామహుల గురించి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యాలయం ప్రత్యేకాధికారి పిభే, ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ పితామహుడు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కుర్చీల ఆట పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ బహుమతి జి.శ్రీలక్ష్మి, ద్వితీయ బహుమతి షేక్ అబ్దుల్ హమీద్, తృతీయ బహుమతి షేక్ యాసిన్‌లకు ఎంఈవో పి.ఆంజనేయులు అందజేశారు. గ్రంథపాలకురాలు కె.ఝాన్సీ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం

మార్కాపురం: పట్టణంలోని పూలసుబ్బయ్య కాలనీలో ఏర్పాటు చేసిన సిమెంటు రోడ్డును గురువారం వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ షెక్షావలి, వార్డు అధ్యక్షులు షేక్ దస్తగిరి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ ఉస్మాన్ తదితరులు ప్రారంభించారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, చైర్మన్ బాలమురళీకృష్ణ సహకారంతో రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో షేక్ బిలాల్, ఖలీల్, శ్రీనివాసులు, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

నికరంపల్లి ఎంపీటీసీ మృతికి జంకె ఘన నివాళి



వేమారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జంకె

మార్కాపురం రూరల్: మండలంలోని నికరంపల్లి ఎంపీటీసీ సభ్యుడు వేమారెడ్డి దశదిన కర్మ గురువారం స్వగ్రామంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

శనగ విత్తనాలు పంపిణీ

తర్లుపాడు: స్థానిక ఆర్‌బీకేలో గురువారం ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి శనగ రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతిగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. తర్లుపాడు ఆర్‌బీకే పరిధిలో 300 క్వింటాళ్లు, సీతానాగులవరం ఆర్‌బీకే పరిధిలో 250 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు అందించినట్లు ఏఓ వెంకటేశ్వర్లు తెలిపారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సర్పంచ్ పి.వరాలు, నాయకులు ఎబినేజర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

కొనకనమిట్ల: ప్రపంచ కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల కడప ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో కొనకనమిట్ల మండలం వెలుగొండలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆర్ట్స్ టీచర్ కొమ్ము ప్రసాదరావు పర్యవేక్షణలో పెయింటింగ్ పోటీల్లో పాల్గొన్న ఎం.మహేష్, బి.అభిషేక్ బంగారు పతకాలు చ ఎం.మహేష్, ఎం.భరత్ రజత పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతోపాటు ఆర్ట్స్ టీచర్‌ను అభినందించారు.

సీజ్ చేసిన ఇసుక బహిరంగ వేలం

పొదిలి రూరల్: మండలంలోని సూదనగుంట సచివాలయంలో సీజ్ చేసిన ఇసుకను అధికారులు గురువారం బహిరంగ వేలం వేశారు. గతంలో తుమ్మగుంట పంచాయతీలోని గురుగుపాడులో అక్రమంగా తరలిస్తున్న 210 టన్నుల ఇసుకను పోలీసులు సీజ్ చేసి నిల్వ ఉంచారు. ఆ ఇసుకను తహసీల్దార్ సీహెచ్ అశోక్‌కుమార్ రెడ్డి, ఎస్సై వెంకట సైదులు, తుమ్మగుంట, సూదనగుంట సర్పంచ్‌లు అంబవరపు తిరుపతిరెడ్డి, కసిరెడ్డి కోటిరెడ్డి, గ్రామ పెద్దల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఇసుకను వేముల గ్రామానికి చెందిన అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి రూ.99,750కు దక్కించుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలంలోని రాయవరం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సబ్ ఇంజినీర్ సుబ్బరాయుడు తెలిపారు. రాయవరం, గోగులదిన్నె, ఇండస్ట్రియల్ ఎస్టేట్, డ్రైవర్స్ కాలనీ, ఏకలవ్య కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని సబ్ ఇంజినీర్ కోరారు.

ఫ్లోరోసిస్‌ను నియంత్రిద్దాం

కురిచేడు: ఫ్లోరోసిస్‌ను అందరం కలిసి నియంత్రిద్దామని జిల్లా ఫ్లోరోసిస్ నోడల్ అధికారి డాక్టర్ అనిల్ పిలుపునిచ్చారు. జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ మరియు నివారణ కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని పడమరవీరాయపాలేన్ని సందర్శించారు.

అయ్యప్ప సన్నిధిలో అన్నదానం



పూజలు నిర్వహిస్తున్న జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: స్థానిక అయ్యప్పస్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని గురువారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జంకె మాట్లాడుతూ.. ఏటా వేలాది మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. అధ్యక్షుడు తాడువాయి మల్లికార్జునరావు మాట్లాడుతూ.. ఈనెల 16 నుంచి డిసెంబరు 26 వరకు అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి, ఎమ్మెల్యే కేపీ సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి, ఇమ్మడి కాశీనాథ్, కార్యదర్శి పి.కృష్ణయ్య, కోశాధికారి పీవీ సత్యమోహన్‌రావు, ఉప్పు వెంకటరమణ, పంబి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. జంకె వెంకటరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నూతన శకంలో సహకార సంఘాలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్‌వో రాజశేఖర్

యర్రగొండపాలెం: అస్తవ్యస్తంగా ఉన్న సహకార సంఘాలు ప్రభుత్వం ఇచ్చిన చేయుతతో నూతన శకంలో అడుగు పెట్టాయని జిల్లా సహకార అధికారి పోలిశెట్టి రాజశేఖర్ అన్నారు. గురువారం 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా స్థానిక కో ఆపరేటివ్ సొసైటీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల కాలంగా సహకార సంఘాలు అభివృద్ధికి నోచుకోలేదని, అనేక సంఘాలు నష్టాల బాటలో ఉన్నాయని చెప్పారు. ఈ తరుణంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆప్కాబ్‌కు రూ.100 కోట్లు, సెంట్రల్ బ్యాంకులకు ఒక్కొక్కదానికి రూ.30 కోట్లు ప్రకారం అందించడంతో నిలదొక్కుకోగలిగామని పేర్కొన్నారు. జిల్లాలోని యర్రగొండపాలెం, పామూరు, చెరుకూరు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెట్రోలు బంకులు ఏర్పాటు చేసుకున్నామని, తద్వారా వచ్చే ఆదాయంతో సొసైటీల నిర్వహణ సజావుగా జరుగుతుందని పేర్కొన్నారు. తొలుత సహకార సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు. డిప్యూటీ డీఆర్వో వీరప్రసాద్, కో ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ కోటేశ్వరరావు, సీఈవో సయ్యద్ అహ్మద్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య, సొసైటీ చైర్మన్ మేడగం వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ గూడ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పీసీఓడీపై విద్యార్థినులకు అవగాహన

మార్కాపురం టౌన్: స్థానిక కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థినులకు పీసీఓడీపై గైనకాలజిస్ట్ డాక్టర్ కల్యాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులు యుక్త వయసులో వచ్చే మార్పులపై అవగాహన కలిగి ఉండాలని, పౌష్టికాహారంతోపాటు వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అన్నా కృష్ణచైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రంగనాయకులు, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు. డాక్టర్ కల్యాణిని సన్మానించారు.

కొనకనమిట్లలో విద్యుత్ అదాలత్

దర్శి: కొనకనమిట్లలో ఈ నెల 20వ తేదీన విజయవాడకు చెందిన కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ ఫోరం ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు దర్శి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.అబ్దుల్ కరీం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొనకనమిట్లలోని సెక్షన్ ఆఫీస్ ప్రాంగణంలో జరిగే ఈ కార్యక్రమానికి సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ రిటైర్డ్ జడ్జ్ ఎన్.విక్టర్ ఇమ్మానుయేలు హాజరవుతారన్నారు. ఒంగోలు ఎస్ఈ కేవీజీ సత్యనారాయణ, విద్యుత్ అధికారులు పాల్గొనే కార్యక్రమంలో వినియోగదారులు తమ ఫిర్యాదులు రాతపూర్వకంగా ఇచ్చి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కోరారు.